# పడ్డానండి ప్రేమలో మరి!

- కె. నారాయణరావ్

"మధూ! కనీసం ఇప్పుడైనా పెళ్ళిచూపులకి వెళ్ళిరా నామాట విని... ఇంకెన్నాళ్ళు చెప్పు! ఈ ఒంటరి బ్రతుకు.." విశాలాక్షి మరోసారి కొడుకుని పెళ్ళి విషయం కదిపి చూసింది.

"మమ్మీ! ఇలా పాత చింతకాయ పచ్చడి పెళ్ళిచూపుల ఏర్పాట్లు వద్దని చెప్పానా! నాకు ఇంట్రస్ట్ లేదు. నేను చేసుకోబోయే అమ్మాయి మనసేమిటి, వ్యక్తిత్వమేమిటో ముందుగా తెలియాలి నాకు. అప్పుడే పెళ్ళి... దట్సాల్?"



"అంటే.. ప్రేమించి పెళ్ళి చేసుకుంటావా?"

"అలా అని ప్రేమించే పెళ్ళి చేసుకోవాలనే సెంటిమెంట్లేమీ లేవు. నాకు.. నామనసుకు నచ్చితే చేసేసుకుంటాను."

"పెళ్ళిచూపులు ఎరేంజ్ చేసి, పెళ్ళి చేస్తానంటే పాతచింతకాయ పచ్చడి అంటావ్... పోనీ ప్రేమించి పెళ్ళిచేసుకో.. అంటే సెంటిమెంట్లు లేవంటావ్.. ఎలారా నీతో. నీకెప్పటికి పెళ్ళికావాలి? నాకు ఎప్పటికి మనమడు రావాలి. ఫ్చ్.." నిట్టూర్చింది విశాలాక్షి.

అది ఆ ఇంట్లో రొటీన్‌గా ఉండే భాగోతమే. కొడుకు మనస్తత్వం ఆవిడకి అర్థంకాదు. అలా అని ఏమీ ప్రయత్నించకుండా ఉండనూ లేదు. ఏదైనా ఆలోచించాలి దీనికి పరిష్కారం అనుకొంది. అందులో భాగంగానే ఆఫీసు పని మీద కొడుకు వైజాగ్ ప్రయాణం అవుతూంటే.. ఫ్లాష్‌లా ఓ ఆలోచన వచ్చింది. వచ్చిన వెంటనే ఆచరణలో పెట్టాలనుకొంది.

★ ★ ★

ఆఫీస్ పనిమీద రెండు రోజులు వైజాగ్ క్యాంప్ మధుకి. ఆదివారం గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తున్నాడు. కోచ్ నెంబర్ సిక్స్. బెర్త్ నెంబర్ ఐదు. ఆ మాత్రం తెల్సుకుంటే చాలు విశాలాక్షికి. తన ప్లానుకి పదును పెట్టింది.

★ ★ ★

"ఒరే మధూ! రైల్లోకి ఏం చేయమంటావ్? పులిహోరా? ఉప్పిడి పిండా?"

"అబ్బ! వద్దు మమ్మీ. ఎందుకు నీకు శ్రమ. హాయిగా మీల్స్ ఆర్డర్ చేస్తాను."

"నీ ఇష్టం. మళ్ళీ ఏమీ ఇవ్వలేదని నన్ను అ‌నొద్దుసుమీ.."

"ఛ.. ఎందుకంటాను.. నువ్వు నా డియర్ మమ్మీవి."

"చాల్లే సంబడం." ఆవిడ ముసిముసి నవ్వులు నవ్వుతూ అంది.

★ ★ ★

గోదావరి బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. గబ గబా వచ్చి ఎక్కాడు మధు. చేతిలోని సూట్‌కేసు సీటు కింద పెట్టి, చెయిన్ తీసి లాక్ చేశాడు.

తరువాత స్థిమితంగా కూర్చున్నాడు సీటులో

అప్పుడు చుట్టుపక్కల వారిని పరిశీలనగా చూడ్డం మొదలెట్టాడు. ఎదురుగా ఇద్దరు మెరుపుతీగలు. టీనేజ్ అమ్మాయిలు పక్కన ఓ ముసలి దంపతులు. మరోసీటు ఖాళీ. అంటే విజయవాడ కోటాలో ఎక్కుతారన్నమాట. అనుకున్నాడు.

'హమ్మయ్య! అయితే రేపొద్దున్న వైజాగ్ వెళ్ళేవరకూ హాయిగా ఈ మెరుపు తీగలిద్దర్నీ చూసుకుంటూ గడిపేయొచ్చన్నమాట.' అనుకున్నాడు.

మెల్లగా బయలుదేరి వేగం పుంజుకుంది గోదావరి. ఆ మెరుపుతీగల్లో ఓ మెరుపుతీగ చుడీదార్ వేసుకుంది. మరో అమ్మాయి చీర కట్టుకుంది.

"స్వప్నా! బేగ్‌లోనుండి వాక్‌మెన్ తీసివ్వవే." అంది చుడీదార్.

'అయితే చీర పేరు స్వప్న' అన్నమాట. అనుకున్నాడు వెంటనే మధు.

స్వప్న వాక్‌మెన్ తీసిచ్చింది. హెడ్‌ఫోన్స్ చెవుల్లో పెట్టుకుని ఆన్‌చేసుకుంది చుడీదార్.

స్వప్న బ్యాంక్ ఎగ్జామ్ బుక్ తీసి చదువుకోసాగింది.

అంతా గమనిస్తూ కూర్చున్నాడు మధు. ఎందుకో అతనికి అందంలో చుడీదార్ అమ్మాయి పిచ్చపిచ్చగా నచ్చేసినా, అణుకువ, పొద్దికలో స్వప్న నచ్చింది.



స్వప్న కాస్త నల్లగా ఉన్నా కళగల ముఖం.

చుడీదార్ స్టన్నింగ్ బ్యూటీ అయినా సరే, ఎందుకో అతన్ని ఆకర్షించలేకపోతోంది.

మ్యాగ్‌జైన్స్ వచ్చాయి ఈలోగా.

అతని ఫేవరేట్ వీక్లీ ఆంధ్రభూమి కొని తిరగేయసాగాడు.

మధ్య మధ్యలో ఇద్దరమ్మాయిల్నీ గమనిస్తున్నాడు.

అప్పటికే వరంగల్ దాటింది ట్రైన్.

"శ్వేతా! యాపిల్ కోసివ్వనా!" అని అడిగి, శ్వేత సరేననడంతో స్వప్న యాపిల్ కోయసాగింది.

అయితే చుడీదార్ పేరు శ్వేత అన్నమాట. లవ్లీ.. అనుకున్నాడు మధు.

స్వప్న కోసి ఇస్తూంటే, శ్వేత పాటలు వింటూ తినసాగింది.

'వీళ్ళిద్దరూ.. అక్కచెల్లెళ్ళా? ఫ్రెండ్సా?' మధూ ఆలోచిస్తున్నాడు.

'శ్వేతది హాయిగా ఎంజాయ్ చేసే మెంటాలిటీ అనుకుంటా..' అనుకున్నాడు మనసులో.

స్వప్న అలా కాదని ఆమె ప్రవర్తనే చెపుతోంది.

ఎంతో ఒద్దికగా పొందిగ్గా ఉందా అమ్మాయి. ఒకే ఏజ్ అమ్మాయిలయినా ఎంత తేడా?!

మీల్స్ బోయ్ వస్తే ఒక మీల్ ఆర్డర్ చేశాడు మధు.

రాత్రి తొమ్మిది దాటడంతో అందరూ టిఫిన్ బాక్స్‌లు ఓపెన్ చేశారు.

స్వప్న కూడా లేచి బ్యాగ్‌లో ఉన్న కేరేజ్ తీసి పెరుగు అన్నం, నిమ్మకాయ వూరగాయ వేసి శ్వేతకి అందించింది.

"స్పూన్ తేలేదా?" అడిగింది శ్వేత.

"తెచ్చాను. ఉండు ఇస్తాను.." అని వెతికి తీసి ఇచ్చింది. వాటర్ బాటిల్ తీసి ఇచ్చింది.


అప్పుడు తను మరో ప్లేటులో పెట్టుకుంది. మెల్లగా తినసాగింది.

"స్వప్నా! ఇంకాస్త పెట్టు.." అంది ప్లేట్ ఇస్తూ.

మధు అంతా గమనిస్తూనే ఉన్నాడు.

'ఏం! టిఫిన్ కేరేజీ అక్కడే

## అప్పు



''అదేమిటి! గుడి లోపలికి రాకుండా అలా గేటు బయట నుండే దణ్ణం పెట్టుకుంటు న్నావు?'' ప్రశ్నించాడు మనోజ్.

''నేను గుడిలోకి వెళ్లినప్పుడల్లా నా బాకీ ఎప్పుడు తీరుస్తావని పూజారి వేధించుకుని తింటున్నాడు'' అసలు విషయం చెప్పాడు దినకర్.

-పి.రవీంద్ర (హైదరాబాద్)

## ఇడియట్-స్టుపిడ్

''ఇడియట్... స్టుపిడ్... ఇడియట్... స్టుపిడ్'' అని గొడవ పడుతున్నారు ఇద్దరు కుర్రాళ్ళు.

రోడ్డున పోతున్న వ్యక్తి ''ఎందుకయ్యా అలా గొడవ పడతారు?'' అని అడిగాడు.


''మేము గొడవ పడడంలేదండీ! ఇడియట్ సినిమాకని వాడు, స్టుపిడ్ సినిమాకు వెళ్తామని నేను అంటున్నాను. అంతే!''


## సినిమా టైటిల్

''ఏమయ్యా డైరెక్టరూ! ఈ సినిమాకు ఏం పేరు పెడదాం?'' అని అడిగాడు నిర్మాత.

''ఉండండి. దారంట పోతున్న అమ్మాయిని కామెంట్ చేద్దాం. ఆమె తిట్టిన తిట్లు నుండే పేరు సెలెక్టు చేద్దాం'' తాపీగా చెప్పాడు డైరెక్టర్.

-చప్పా నాగేశ్వరరావు (పాములవలస)






ఉందిగా. పెట్టుకోలేదూ!' అనుకున్నాడు.

స్వప్న తినడం ఆపి, ఆ అమ్మాయి ప్లేటులో పెట్టింది ఉన్నది కాస్తా!

కనీసం 'నీకు చాలా' అని కూడా అడగని శ్వేత పైన చాలా కోపం వచ్చేసింది అనుకోకుండానే మధుకి.

★ ★ ★

అందరూ డిన్నర్ ముగించడంతో బెర్తులు పరవడం మొదలుపెట్టారు.

ఈసారి కూడా స్వప్నే బెర్తులు వేసి, బ్యాగ్‌లో నుండి బెడ్‌షీట్స్ తీసి వేసింది.

శ్వేత మాత్రం వాక్‌మ్యాన్ వింటూ, కిటికీలో నుండి చూస్తూ కూర్చుంది.

మిడిల్ బెర్తులో, లోయర్ బెర్త్‌లో పక్కలు నీట్‌గా సర్దింది.

"శ్వేతా! నువ్వెక్కడ పడుకుంటావ్?" స్వప్న అడిగింది మిడిల్ బెర్త్ ఎక్కబోతూ ఆగి.

"నేను మిడిల్ బెర్త్‌లో పడుకుంటా! నాకదే ఇష్టం. నువ్వు లోయర్ బెర్తులో పడుకో." అంది ఆర్డర్ చేస్తున్నట్టు.

"సరే." అని దిగిపోయింది స్వప్న.

వార్నీ! ఎంత పొగరు ఈ అమ్మాయికి. అన్నీ ఆమె ఇష్టమే అనుకుంటా.. అని ఆశ్చర్యపోయాడు మధు.

ఇద్దరూ ఒకే ఏజ్ పిల్లలే అయినా, ఇద్దరికీ ఎంత తేడా? అనుకున్నాడు మరోసారి.

శ్వేత అందంగా ఉన్నా, స్వప్న నెమ్మదితనం ముందు ఆమె అందం వెల వెల బోతోంది.

శ్వేతని చేసుకునేవాడు ఎవడోకాని వాడి జీవితం వరల్డ్ ట్రేడ్ సెంటరే. స్వప్నని చేసుకునేవాడు అదృష్టవంతుడు అవుతాడు.

స్వప్నలాంటి వారు సర్దుకుని సంసారాన్ని నడిపేస్తారు.

శ్వేతలాంటి వాళ్ళు డామినేట్ చేస్తారు. ఆలోచిస్తునే ఉన్నాడు మధు పడుకునే ఉన్నా.

అతనికి రాత్రంతా రైల్లో ఆగకుండా కలలే!

తెల్లవారేక అనుకున్నాడు మనసులో పెళ్ళంటూ చేసుకుంటే స్వప్నలాంటి అమ్మాయినే చేసుకోవాలని.

కానీ స్వప్నే అతని భార్య అవుతుందని ఆ క్షణంలో తెలియదతనికి!

★ ★ ★

వైజాగ్ కాంప్ ముగించుకుని ఆరోజే ఇంటికి వెళ్ళాడు.

తల్లి హాల్లో కూర్చొని పెళ్ళికూతుళ్ళ ఫోటోలు చూస్తోంది.

యధాలాపంగా ఆ ఫోటోలవైపు చూసిన మధు స్వప్న ఫోటోని చూస్తూనే ఉలిక్కిపడ్డాడు.

"మమ్మీ! ఈ ఫోటో.." అన్నాడు చేతిలోకి తీసుకుంటూ.

పక్కనే మరో ఫోటోలో శ్వేత.

"మధూ! మన పక్కింటి కమల ఆంటీ వాళ్ళబ్బాయి బాబ్జీ కోసం పెళ్ళికూతుళ్ళ ఫోటోలు తెప్పించిందంట.. ఒకసారి నన్ను చూసి పెట్టమని ఇచ్చింది.

చూడు! ఈ అమ్మాయి బావుంది కదూ! మన బాబ్జీకి ఈడూ జోడూ కూడా బాగుంటుంది. ఏమంటావ్?" అంది స్వప్న ఫోటో చూస్తూ.

అదిరిపడ్డాడు ఒక్కక్షణం మధు.

"ఈ అమ్మాయి బాబ్జీకా?"

"అవును.. బావుంది కదూ! అయినా బాబ్జీకి నచ్చాలి కదా!

పోనీ.. ఈ అమ్మాయి అయినాసరే బావుంటుంది." అంది శ్వేత ఫోటో చూపిస్తూ.

"మమ్మీ! ఫోటోలను చూస్తే మనిషి మనస్తత్వాలెలా తెలుస్తాయి. డామిట్.." స్వప్నని బాబ్జీ కోసం ఆవిడ సెలక్ట్ చేయడం భరించలేకపోతున్నాడు.

"ఫోటో నచ్చితే ఆ అమ్మాయిని చూడ్డానికి వెళ్తారురా! వాళ్ళే మాట్లాడుకుంటారు.. మనకేంటీ?"

ఇక ఆగలేకపోయాడు మధు.

"మమ్మీ! ఈ అమ్మాయి నాకు నచ్చింది. నేను వెళ్ళేరోజు ట్రైన్‌లో ఈ ఇద్దరమ్మాయిల్నీ చూసాను. స్వప్నని పెళ్ళిచేసుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నాను."

మొత్తం సంగతంతా చెప్పేశాడు తల్లికి.

ఆవిడ ముసిముసిగా నవ్వుతూ..

"సరే మరి! స్వప్నని చూడ్డానికి ఎప్పుడు వెళదాం.." అంది.

"ఇక డైరెక్ట్ ముహూర్తాలే పెట్టించేయ్! ఇక మళ్ళీ చూడ్డాలు అవీ ఏం అక్కర్లేదు." మధు ఆత్రుతకి నవ్వుకుంది ఆవిడ.

తనే కావాలని తన స్నేహితురాళ్ళ పిల్లలైన శ్వేత, స్వప్నని బతిమాలి అదే ట్రయిన్‌లో పంపిందని, ఒకర్ని సాంప్రదాయబద్ధంగా నటించమందని మధుకి తెలిసే అవకాశం లేదు ఎప్పటికీ.

మధు మాత్రం హుషారుగా పడ్డానండీ ప్రేమలో మరి.. అని పాడుకుంటూ తన రూమ్‌లోకి నడిచాడు.

★